మనసెప్పుడూ గుప్పెడే!

— వేదుల శకుంతల



దమయంతి చాలా హడావిడిగా తయారవుతోంది!

బ్యాగ్‌లో కాయితాలన్నీ సర్దుకున్నది. పర్సులో డబ్బు చూసుకుంది.

వాచీలో టైము చూసి, వాల్ క్లాక్‌లో ఓ నిముషం ముందున్నట్టు గమనించి వెంటనే వాచీలో సరి చేసుకుంది. మరొక్కమారు డ్రస్సింగ్ టేబుల్ దగ్గరకి నడిచి, కట్టుకున్న చీర, చేసుకున్న మేకప్ కలియచూసుకుని తృప్తిగా నిట్టూర్చింది.

డ్రాయింగ్ రూమ్‌లో శంకర్రావు పేపర్ చూస్తున్నాడు. అతను ఆఫీసు నుంచి వచ్చి అరగంటైంది. టిఫిన్, కాఫీ ముగించి తీరికగా పేపర్ చదువుకుంటున్నాడు. బాబూ, పాప బయట ఆటలాడుకుంటున్నారు.

"చూడండీ! నేను వచ్చేసరికి బాగా ఆలస్యమై పోతుంది. ఒకవేళ పిల్లలు ఆగలేకపోతే...." అర్థోక్తిలో ఆగిపోయింది, దమయంతి.

పేపర్‌లో నుంచే తల ఊపుతూ "అలాగేలే! వాళ్ళకి భోజనాలు పెట్టేస్తాను," అన్నాడు.

"అప్పడాలు వేయిస్తే చల్లారిపోతాయనీ...." వాక్యం పూర్తి చేయలేకపోయింది.

"సరే! సరే! నేను తర్వాత వేయిస్తాలే!" పేపర్‌లో నుంచే చెప్పాడు. "మీరు కూడా తినేయండి నా కోసం ఆగవద్దు!" రవ్వంత అభిమానం తొంగిచూసింది.

మెల్లగా పేపర్ పక్కకి జరిపి చూసేడు.

వనితా మండలివాళ్ళు ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపన్యసించడానికి వెళుతోంది దమయంతి! అభ్యుదయ పథంలోకి పయనిస్తూ, ఆదర్శవంతులై అనేక కార్యక్రమాలు చేపట్టి విజయవంతంగా నడిపిస్తున్న సమాజం, అది!! దమయంతి దానికి ప్రెసిడెంట్!

వరద బాధితులకి, చందాలు వసూలు చేసి వస్త్రాలు పోగుచేసి, బియ్యం సేకరించి, స్వయంగా అందచేసేరు! అనాథ బాలికలకి ఉచితంగా విద్య నేర్పించే పథకం చేపట్టేరు. వరకట్నదురాచారాన్ని రూపుమాపాలని ఎన్నోసార్లు నినాదాలు చేసేరు. కులం, మతం అనే అడ్డుగోడలను పడగొట్టి తీరాలని ఆదర్శ కళ్యాణమండపం స్థాపించి, ఒకరిద్దరికి వివాహాలు కూడా జరిపించేరు; ఈ మధ్య ఆడవాళ్ళపై జరుగుతున్న అన్యాయాలకీ, అక్రమాలకీ నిరసనగా ప్రభుత్వ కార్యాలయాలముందు నిరవధిక నిరాహారదీక్ష సాగించి సాటి ఆడజాతి మీద తమ సానుభూతి ప్రకటించుకున్నారు. పేపర్లో గానీ న్యూస్‌లో గానీ ఏ వార్తవున్నా—అందులో స్త్రీజాతిపట్ల అగౌరవం గానీ అమానుషం గానీ కనబడినా, వినబడినా—వెంటనే ఆ సమాజం విరుచుకుపడుతుంది! ఆ దురన్యాయాన్ని ఖండించి తీరాల్సని సమావేశాలు, ఊరేగింపులు జరిపిస్తుంది!

అటువంటి సమాజానికి ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రెసిడెంట్ దమయంతి! ఎన్ని ఉపన్యాసాలు ఇచ్చిందో? స్త్రీకి సమానహక్కులు ఒకరిచ్చేదేమిటి? తనకి జన్మతః వ్యక్తిగత స్వాతంత్రం వుండి తీరుతుంది! తీరాలి! మగపిల్లవాడైనా, ఆడపిల్లైనా, హక్కులు సమానమే! న్యాయం, నీతి సమమే! పురుషుడు స్వార్థపరుడై స్త్రీని అణగదొక్కుతున్నాడు!! ఈ అన్యాయం స్త్రీ సహించరాదు! ఎదుర్కోవాలి!! స్వేచ్ఛావాయువుల్ని పీల్చాలి! ఆడ, మగ తేడాలు భేదభావాలు, రూపుమాపాలి!! అంతా సమానమే!

ఈ రకమైన ఉపన్యాసధోరణి బయటేకాదు.... ఇంట్లో కూడా తరచూ సాగిపోతూనే వుంటుంది.

ఆ ఇంటి గోడలు, ద్వారబంధాలకీ, అంగుళం, అంగుళం మేరకు ఈ మాటలు అతుక్కుపోయేయి! పెరిగి పెద్దవుతున్న పిల్లల్లో, ముఖ్యంగా పాపలో ఈ భావాలు జీర్ణించుకునిపోతున్నాయి ‼

సెవెన్త్ క్లాసు చదువుతున్న పాప — బాబుతో షెటిల్‌కాక్ ఆడుతుంది. సైకిల్ తొక్కుతుంది! ఎక్కువగా సల్వార్, కమీజు, లేదా స్కర్ట్, ఒక్కొక్కప్పుడు బాబు లాగే ప్యాంటు, బుష్‌షర్టు వేసుకుంటుంది! అవన్నీ దమయంతే కుట్టిస్తుంది. స్వేచ్ఛగా, హాయిగా అన్నగారితోపాటు పెరుగుతున్న పాపని తన భావాలకి ప్రతిబింబంగా, ముందు తరాలకి ఆదర్శవనితగా ఊహించుకుంటూ ఎంతో గర్వంగా ఫీలవుతూ వుంటుంది దమయంతి ‼

ఆ దమయంతి ఈ రోజు మండలిలో సుదీర్ఘమైన ఉపన్యాసం ఇవ్వడానికి బయల్దేరింది! దానికి సంబంధించిన కాయితాల బొత్తుని భద్రంగా బ్యాగ్‌లో దాచుకుంది. ప్రతి నిముషానికీ ఎంతో విలువనిస్తుంది. పంక్చువాలిటీ పాటిస్తుంది. అయితే తన కోసం భర్త ఇంటి దగ్గర ఎదురుచూస్తూ కూర్చోడం కొంత చికాకు కల్గించినా....అంతరాంతరాలలో ఒకింత తృప్తీ, గర్వం, కల్గుతూనే వుంటాయి. ఒక్కొక్కప్పుడు తన మండలి కోసం బయటికి వెళ్ళి పగలంతా ఇంటికి రావడానికే వీలుకాకపోతే, ఆ రోజు ఆఫీసుకి సెలవైతే.... శంకర్రావు ఇంట్లోనే వుండి దమయంతి చేయాల్సిన పనులు తను చేసేస్తూ వుంటాడు. మీటింగ్‌లకి వెళ్ళి రాత్రి చాలా పొద్దుపోయినా, విసుక్కోడు! కసురుకోడు! నిర్లిప్తంగా ఊరుకుంటాడు.

దమయంతివల్ల అతనికి ఆదోరకమైన సానుభూతి! జాలి! పాపం కష్టపడిపోతోందనే బాధ! ఉద్రేకంతో ఊగిపోతూ ఆమె చెప్పే మాటలూ, ఉక్రోషంతో స్త్రీ జాతిని వెనకేసుకొస్తూ, మగజాతి మీద విసిరే విసుర్లూ, శాంతంగా సానునయంగా వింటాడు.

వరద వెల్లువని చూసినట్టు చూస్తాడు!

దమయంతి మాటలకి పేపర్ చాటు తీసి చూసిన శంకర్రావు చిన్నగా నవ్వి "ఫర్వాలేదులే! నువ్వు పాపం అక్కడ అలసిపోయి వస్తావు! నేను ఇక్కడ రేడియో వింటూ కాలక్షేపం చేయడమే గదా? నాకేం కష్టం? నువ్వు వచ్చేదాకా ఆగుతాలే!" అన్నాడు.

దమయంతి మరింక మాట్లాడలేదు!

కానీ మనసులోమటుకు అనుకుంది!

కూరలో ఉప్పు ఎక్కువైనట్లయితే, అన్నాన్ని చిన్న చిన్న ఉండలుగా చేసి జాగ్రత్తగా ఆ ఉండలు, విడి విడి అన్నం మెతుకులు కూరలో కలవకుండా, వెయ్యండి. కొంచెం సేపు ఆ విధంగా వుంచి అన్నం వుండలు కూరలోంచి తీసెయ్యండి.

'పాపం! అలసిపోయి వస్తావు' అనకుండా... ప్రోత్సహిస్తున్నట్లో, ఉత్సాహపరుస్తూనో.... చెప్పరాదా? అదేదో డ్యూటీకి వెళుతున్నట్టు భావించక పోతే — సహజప్రేరణతో హృదయాంతరాళాలలో నుండి ఉబికివస్తున్న ఆవేశంతో, చేస్తున్నవి ఈ కార్యక్రమాలని, ఎందుకనుకోరూ? ఇదే! ఇదే! మగవాడికి ఆడదాని ఎడల వుండే చులకన భావం! అందుకే ఆడజాతి ఇలా తిరగబడవలసి వస్తోంది!'

టైము చూసుకుంది. ఇంకా మండలి నుంచి కారు రాలేదు. ఈలోపులో మళ్ళీ ఒకసారి తను ఇవ్వబోతున్న ఉపన్యాససారాంశమైన కాగితాల కట్ట బయటికి లాగి చూసుకుంటూ కూర్చుంది.

శంకర్రావు పేపర్లో మునిగిపోయేడు!

సరిగ్గా ఐదు నిముషాలు గడిచేయి!

బయట నుంచి పాపా, బాబు రివ్వున ఇంట్లోకి పరిగెత్తుకొచ్చేరు. "మమ్మీ మమ్మీ! అవతల వీధిలో మా ఫ్రెండ్స్ వాళ్ళింట్లో అద్దెకున్నారే?.... ఆ అంకుల్ చచ్చిపోయాట్ట!" బాబు బాంబ్ పేల్చినట్టు అన్నాడు. "అబ్బ! మమ్మీ! ఆ ఆంటీ ఎలా ఏడుస్తోందో తెలుసా? క్రిందపడి పొర్లి పొర్లి ఏడుస్తోంది! చూసేసరికి నాకూ ఏడుపొచ్చింది!" పాప గుండెల మీద చేయి అన్చుకుని భరించలేనట్టు తల విదిలిస్తూ చెప్పేసరికి — దమయంతి, శంకర్రావు ఇద్దరూ ఒక్కసారే లేచి నిలబడిపోయేరు!

ఆ అంకుల్‌తోగానీ ఆంటీతోగాని ఈ దంపతులకి పరిచయం లేదు! బాబు ఫ్రెండ్ వాళ్ళింట్లో కొత్తగా అద్దెకు వచ్చారనీ, ఆమె చాలా బావుంటుందనీ, వాళ్ళిద్దరూ ఎంతో అన్యోన్యంగా వుంటారనీ ఆ నోటా ఆ నోటా విన్నారు తప్ప ఎప్పుడు చూడలేదు.

ఇప్పుడు యిలా హఠాత్తుగా ఈ దుర్వార్త విన్నారు.

"రాత్రి కొద్దిగా జ్వరం వచ్చిందిట మమ్మీ! అంతే ఇప్పుడు చనిపోయేరు —" బాబు ఏదో చెప్తున్నాడు.

"మమ్మీ! మమ్మీ! భర్త పోతే భార్య అంతలా ఏడుస్తారా? మరీ అంతగా..." పాప మాటల్ని మధ్యలోనే తుంచేస్తూ, "ఓహ్! పాపా ఊరుకో! అసలు మిమ్మల్ని అక్కడికి ఎవరు వెళ్ళమన్నారూ? వెళ్ళండి డాబా మీదకి వెళ్ళండి!" గదమాయించి వాళ్ళని అక్కడి నుంచి పంపించేసింది దమయంతి.

భార్యాభర్తలిద్దరు ముఖాలు చూసుకుని నిట్టూర్చుకున్నారు.

ఇద్దరూ ముందు వరండాలోకి వచ్చి నిలబడ్డారు!

తమకి ఏ విధమైన సంబంధంగానీ, ఫ్రెండ్‌షిప్ గానీ లేని చోటికి ఎలా వెళ్ళగలరు? అలా అని తేలిగ్గా తీసుకునే విషయం కాదు! చాలా సడన్ షాక్ తగిలి మనసంతా శూన్యంగా అనిపించింది, దమయంతికి. రెండు మూడు నిముషాలు అలా నిశ్శబ్దంగా నిలబడ్డాక, ఆమెలో అక్కడి దృశ్యం ఊహలో మెదిలింది ‼ ఆమె కళ్ళు ఎర్రబడ్డాయి.

"—ఒక అందమైన చిన్న వయసుకురాలు.... భర్త చచ్చిపోయి, నిస్సహాయంగా క్రింద పడి దొర్లి ఏడుస్తుంటే....ఎంత హృదయవిదారకంగా వుంటుందీ? అదే భార్యపోతే భర్త నేలమీద పడి ఏడుస్తాడా? హూ! ఎందుకేడుస్తాడు. ఆర్నెల్లు తిరగకుండా మళ్ళీ పెళ్ళికి సిద్ధపడతాడు! మరి ఆ అమ్మాయి గతి ఏమిటీ? ఇక జీవితాంతం ఆ భర్తని తల్చుకుని, తల్చుకుని, కుళ్ళి కుళ్ళి ఏడుస్తుందా? ఆ అమ్మాయి కోరికలు, సరదాలు, అన్నీ ఇకనుంచీ భూస్థాపితమేనా? దాంపత్య సుఖం ఏం తీరిందీ? పాతికేళ్ళకే జీవితం ముగిసిపోయిందా? ఇప్పుడు సమాజం ఆ పిల్లకి ఏమని ధైర్యం చెప్తుందీ? ఉత్తి కల్లిబొల్లి కబుర్లు! పనికిమాలిన ఓదార్పులు! ఎందుకవన్నీ? ఏం చేసుకుంటుందీ? చెప్పండి!" ఉద్రేకంతో - ఊపుగా అసహనంగా ఊగిపోతూ భర్తని ప్రశ్నిస్తుంటే శంకర్రావు చప్పున దమయంతి జబ్బ పట్టుకుని లోపలికి తీసుకెళ్తూ, "ప్లీజ్ దమయంతీ! ఆవేశపడిపోకు? నువ్వు ఇప్పుడు ప్రోగ్రామ్‌కి వెళ్ళాలి! మూడ్ చెడగొట్టుకోకు! మన చేతుల్లో ఏముందీ? కనీసం మనకి తెల్సిన వాళ్ళేనా అయితే - మనకి తోచిన సహాయమో ఓదార్పో అందించేవాళ్ళం! కానీ

ఇప్పుడు మనమేమి చేయగలం! ప్లీజ్ శాంతించు! లైఫ్ అంటే అంతే!!''

"ఛట్! ఏమిటండీ మీరు చెప్పే వేదాంతం? పైగా అవతల ప్రోగ్రామ్ వుందంటారా? హూ! ఇవాళ మా సమావేశంలో ఉపన్యసించబోయేది. ఈ టాపిక్కే!! అనాథ స్త్రీని ఎలా ఆదుకోవాలి? అన్న విషయమేనండీ! కళ్ళ ముందు నిదర్శనంలా ఈ ఉదంతం జరిగింది! ఇంక నేను ఆగలేనండి! వెళ్ళి ఆ అమ్మాయిని ఓదార్చి తీరాలి! భర్త పోయినంత మాత్రంలో బ్రతుకులేదనుకోకని నొక్కి చెప్పాలి!'' అంటూ దమయంతి భర్త చేతి నుంచి విడిపించుకుని విసురుగా చెప్పులేసుకుని బయల్దేర బోయింది.

సరిగ్గా అప్పుడే ఇంటి ముందు మండలివారి కారు వచ్చి ఆగింది! "మేడమ్! త్వరగా బయల్దేరండి! ఇప్పటికే చాలా లేటైపోయింది! వెధవ కారు మధ్యలో ట్రబుల్ ఇచ్చింది!'' అంటూ సుడిగాలిలా అందులో నుంచి వచ్చిన సెక్రటరీ, తదితరులు తొందరపెట్టి-దమయంతికి మరో మాట మాట్లాడ్డానికి అవకాశం ఇవ్వకుండా....బ్యాగ్ వాళ్ళే అందుకుని ఆవిణ్ణి తీసుకెళ్ళి కారులో కూలేసేరు. కారు కదిలి వెళ్ళిపోయింది!

'హమ్మయ్య' అనుకున్నాడు శంకర్రావు.

కుర్చీలో కూలబడి ఆలోచనలో మునిగిపోయేడు!

'నిజమే పాపం! ఆ భార్య ఎంతో చిన్నది! జీవితమంతా ముందే వుంది! బ్రతుకిలా అధ్వాన్నమై పోతే ఎలా నిలదొక్కుకుని జీవించగలదు! భర్తృహీన ఐన స్త్రీ నిజంగా శాపగ్రస్థురాలే! దమయంతి వేదన సరిఐనదే! కానీ కేవలం గొంతు చించుకుని ఆరాటం చూపిస్తే ఏం లాభం? ఇప్పుడు చూపవల్సింది శూరత్వం కాదు! కర్తవ్యం! అందుకు నిదానం అవసరం!! ఆ అమ్మాయి బాధ ఆ వేదన ఇప్పట్లో అరికట్టడం సాధ్యమా? గుండె భారం తీరేవరకూ కన్నీళ్ళు కారిపోవాలి! మనసు తేలిక పడాలి! అప్పటివరకు ఎవరూ ఏమీ చేయ లేరు! ఇంత చిన్న సత్యాన్ని విస్మరించి ఊరికే చిందులు తొక్కుతుంది వెర్రి దమయంతి!' అని పేలవంగా నవ్వుకున్నాడు శంకర్రావు.

ఆ రాత్రి పిల్లలకి భోజనాలు పెట్టి-భార్య రాక కోసం ఓపిగ్గా కాచుకు కూర్చున్నాడు శంకర్రావు.

రాత్రి పదిన్నరకి చొప్పకట్టలా వేళ్ళాడిపోతూ కారుదిగి ఇంట్లోకి వచ్చింది దమయంతి.

వేదిక మీద ఆమె ఎంత వేగిపోయి వుంటుందో మానసికంగా ఎంత ఉద్రేకం పొందిందో గ్రహించుకోగలడు శంకర్రావు. అందుకే ఆమెను పల్కరించి డిస్టర్బ్ చేయకుండా మౌనంగా వూరుకున్నాడు!

తర్వాత చాలా రోజులవరకు దమయంతికి ఆ భర్తృహీనురాలి ధ్యాసే వుండేది. మాటల సందర్భంలో ఆ సంగతే ఎత్తేది!

కొన్నాళ్ళకి-ఒక నెల తర్వాత-ఆ అమ్మాయిని పుట్టింటి వాళ్ళు తీసుకెళ్ళి పోయారని తెల్సి— క్రమంగా ఆ విషయం మరిచిపోయింది!

*

రెండు మూడు సంవత్సరాలు – కాలమానంలో కరిగిపోయాయి!

ఆరోజు శంకర్రావు ఆఫీసునుంచి టిఫిన్ కాఫీ కానిచ్చి తీరికగా కూర్చున్నాడు!

ఈ మధ్య కాలంలో దమయంతి అనేక బృహత్తర కార్యక్రమాలు చేపట్టింది! ఆ పనుల ఒత్తిడిలో మునిగిపోయింది. వయోజనులకి విద్య నేర్పిస్తున్నారు మండలివారు. మురికి వాడలకి వెళ్ళి ఆరోగ్య సూత్రాలు బోధిస్తున్నారు! హరిజనోద్ధరణ కోసం అనేక రూపకాల్ని రేడియోద్వారా ప్రసారం చేయిస్తున్నారు. ఇంకా ఎన్నెన్ని చేయగలరో.... చేయాలో నిరంతరం ఆలోచిస్తూనే వుంటుంది దమయంతి!

దమయంతీ! ఇవాళ మా సెక్షన్‌లోకి కొత్త టైపిస్టు వచ్చింది!'' అన్నాడు శంకర్రావు.

చదువుతున్న పుస్తకంలో నుంచి తలఎత్తి చూసి "ఓ! ఇంతవరకు లేడీ టైపిస్టు లేదనుకుంటాను. మీ సెక్షన్‌లో?'' అని అడిగింది.

"ఉహూ! ఈవిడే ఫస్టులేడీ టైపిస్టు!''

"పోనీలెండి! ఎప్పుడూ మగవాళ్ళకే దోచిపెట్టకుండా కాస్త ఆడవాళ్ళని కూడా గుర్తిస్తున్నారు మీ కంపెనీ అధినేతలు!'' నవ్వింది.

"అన్యాయం! మా కంపెనీ వాళ్ళకేమి ఆడవాళ్ళంటే పక్షపాతం లేదోయ్! ఇంతవరకు ఎవరూ రాలేదంతే! అది సరే! టైప్ మాత్రం భలేగా కొట్టుందోయ్! యమ స్పీడ్‌లే!''

"ఊ! మరేమిటనుకున్నారూ? పెద్ద మీ మగవాళ్ళే ప్రజ్ఞావంతులు అనుకోకండి! ఏ రంగంలో చూసినా మా జాతి మిమ్మల్ని మించిపోతూనే వుంది. అయినా పౌరుషం చావక మీరంతా కుప్పిగంతులు వేసి, దర్పాలు ఒలకబోస్తున్నారు! చూస్తుండండి మా ఆడవాళ్ళు ఎంత ప్రగతి సాధిస్తారో!'' సవాల్ చేసింది గర్వంగా దమయంతి.

డా॥ హెచ్. మహేశ్వరీదేవి

విశాఖపట్నం సిటీ లయన్స్ క్లబ్బు స్థాపక సభ్యురాండ్రలో ఒకరైన డా॥ హెచ్. మహేశ్వరీదేవి 1980-81 సంవత్సరంలో క్లబ్బు అధ్యక్షురాలుగా గణనీయమైన సేవలను నిర్వహించి బంగారు పతకాన్ని అందుకున్నారు. ఆమె నిర్వహణలో లయన్స్ క్లబ్బు విశిష్ట సామాజిక సేవాషీల్డులతోపాటు గ్రామీణాభ్యుదయం, శిశు సంక్షేమం కార్యక్రమాలలో కూడ ఉత్తమ బహుమతులను (షీల్డులను) గెల్చుకొంది. ఇటీవల ఆమె అంతర్జాతీయ లయన్స్ అధ్యక్షుని (U. S. A.) దగ్గరనుండి "ఔట్ స్టాండింగ్ లయన్స్ ప్రెసిడెంట్" అవార్డును అందుకున్నారు. ప్రస్తుత సంవత్సరంలో లయన్స్ అండ్ లయన్‌లేడీస్ క్లబ్బుల ప్రాంతీయ కో-ఆర్డినేటరుగా (రీజియన్స్ III & IV) విధి నిర్వహణ చేస్తున్నారు.

ప్రొఫెసర్ మహేశ్వరీదేవి వాల్తేరు ఆంధ్రా యూనివర్శిటీ వృక్షశాస్త్ర విభాగంలో ఆచార్య పదవిని నిర్వహిస్తున్నారు. ఆ హోదాలో ఆమె దేశంలోని పలు ప్రాంతాలలో అనేక జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో పాల్గొనడమే గాక వందకుపైగా ప్రచురణలు గావించారు. —విలేకరి

"అయ్యబాబోయ్! నేరకపోయి చెప్పేను. నా మీదకి దండెత్తకు!!" భయంగా చేతులడ్డం పెట్టుకుంటున్న భర్తని చూసి సుతారంగా నవ్వింది.

అప్పుడే అక్కడికి వచ్చిన పాపకూడా అమ్మతో పాటు నవ్వు జోడించి, "డాడీ! నేను అన్నయ్యతో బెట్ కట్టేను తెలుసా? నేను తన కాలేజీలోనే చదివి-డిగ్రీలో క్లాసులో కల్పకుని - తనకన్నా ఫస్టుగా ప్యాసవుతానని పందెం కాసేను." అంది మూతి గమత్‌గా తిప్పి.

"ఆ! ఆ! కాస్తావు! నీకు మా కాలేజీలో అసలు సీటువస్తే గదా?" బాబు ఉడికించేడు.

"ఏం? ఎందుకురాదూ? మీ బోడి కాలేజీ అంత గొప్పదా?" యుద్ధానికి దిగింది పాప.

"బోడి' అన్నాక ఇంకెందుకట నువ్వు దాంట్లో చదవడం?"

"నీతో సమంగా వుండాలనే!'

"ఎప్పటికీ కాలేవు!"

"ఎందుకు కాలేనూ? అయితీరుతాను!" పట్టుదలగా అరచేతిలో కొట్టూ మరీ చెప్పింది.

"ఏడ్చేవ్?"

"నువ్వే ఏడుస్తున్నావ్ నా గొప్ప భరించలేక?"

"ఏమిటే నీ గొప్ప" బాబు కోపంగా హూంకరించేడు.

"అబ్బబ్బ! ఏమిట్రా మీ కయ్యాలు? పెద్దవాళ్లైనా మీకింకా చిన్నతనం పోలేదు. ప్రతి మాటకి ముందు పోట్లాటే!" శంకర్రావు విసుక్కున్నాడు. "చూడండి డాడీ! అదే అలా ఒంటి కాలుమీదలేస్తుంది! ఆడపిల్లనని ఓ నెమ్మదీ పాడూ లేదు?"

బాబు మాట పూర్తి కాకముందే దమయంతి కల్పించుకునీ "బాబూ! ఏమిటిరా నువ్వు చెప్పేది? 'ఆడపిల్ల' అంటే అణిగి మణిగి వుండాలా? ఈ పాత చింతకాయ భావం నీలో జీర్ణించుకు పోయిందన్నమాట? 'అది', 'ఇది' అని చెల్లాయిని అలాగే సంబోదించడం? ఆడవాళ్ళ పట్ల అంత తేలిక అభిప్రాయం పనికిరాదు. నేను ఇంత కాలంగా నూరిపోస్తున్నా నీకు వివేకం కలగలేదా? ఇప్పుడు పాప మాత్రం తప్పేమందీ? తను నీ కాలేజీలో చదువుతానంటే నీకెందుకంత ఉక్రోషం? పాపని ఎప్పుడూ తక్కువ చేసి చూడకు! ఈ ఇంట్లో నువ్వూ, పాప సమానమే! నీలాగ పాప కూడా స్వేచ్ఛగా స్వతంత్రంగా తిరగాలి! బ్రతకాలి! 'ఆడపిల్ల' అంటూ హద్దు పెట్టకు! ఈ మాట ఇంకోసారి నేను వినడానికి వీలులేదు. తెల్సిందా?" అంటూ ప్రక్కకి తిరిగి భర్తవైపు చూసింది. శంకర్రావు పేపర్లో దూరిపోయాడు ఎప్పుడో!!

బాబు తల వొంచుకుని సన్నగా గొణుక్కుంటూ బయటికి వెళ్ళిపోయేడు. మరి కొద్దిసేపటికే పాప కూనిరాగం పాడుకుంటు, సైకిల్ తీసుకుని హుషారుగా షికారుకి బయల్దేరింది!

"మీరు అసలు ఏదీ పట్టించుకోరు. అందుకే బాబు బుద్ధులు అలా సంకుచితంగా వున్నాయి!" దమయంతి ఉన్నట్టుండి భర్తకి చురక అంటించింది.

శంకర్రావు పేపర్లో నుంచే అన్నాడు.

"పాప మాత్రం ఏం తక్కువ తిందీ?"

"అదిగో! అదే వద్దనేది! ఎందుకు తక్కువ తినాలీ? ఈ ఇంట్లో మనకి ఇద్దరు పిల్లలున్నారు! వాళ్ళు ఆడ, మగ, అనే బేధం చూపించకుండా, పెంచాలనే నా ధ్యేయం!" దమయంతి ముఖం క్రోధంగా మారింది.

పి. సుజాత

మద్రాసు ఎతిరాజ్ కళాశాలలో బి. ఎస్సి చివరి సంవత్సరం చదువుతున్న పి. సుజాత, కళాసాగర్ — వనిత నిర్వహించిన పోటీల్లో 'స్లెయిట్ సైకిలింగ్'లో బహుమతి పొందింది. తన ఏడవ ఏటనే సైకిలింగ్ నేర్చుకున్నాననీ, అప్పట్నుంచీ సైకిల్ స్పోర్ట్ మీద కూడా ఉత్సాహం కలిగిందనీ, చెబుతోంది ఆమె. ఆంగ్ల సాహిత్యం మీద, ఆంగ్లంలో వ్యాసాలు రాయడం మీద అభిలాష. బహుమతి కూడా పొందారు; పోటీల్లో పాల్గొనడం సరదా.

"సరే! సరే!"

"ఎందుకు నోటి చివర మాటలు? మీ మనసులో ఈ తారతమ్యాలుండబట్టే బాబుని వెనకేసుకొస్తున్నారు!"

తక్కున పేపర్ తీసి చూసేడు!

"దమయంతీ! తేడాలు, బేధాలు కాదు. బాబుని ఒంటరిగా చేసి అందరం వాణ్ణి మందలించడం మంచిది కాదు. వాడి మనస్సు నొప్పించకుండా చూడాలన్న సంగతి మర్చిపోతున్నావు!"

"లేదు! నేనేదీ మర్చిపోను!" ధీమాగా పలికింది.

"ఆల్‌రైట్! మంచిదే!" అంటూ పేపర్ అందుకున్నాడు మళ్ళీ!

తర్కించుకోవడం, ఘర్షణపడటం శంకర్రావు మనస్తత్వం కాదు. సహనం, ఓర్పు.... సర్దుకుపోవడం—అతని తత్వం!

Hemakoti ... WRITER APSEB ... RAMAKRISHNA NAGAR Plot No. 24 SRIKAKULAM

దమయంతిని అణిచిపెట్టాలనీ తన వ్యక్తిత్వం చూపాలనీ శంకర్రావు ఎన్నడూ అనుకోలేదు! అందుకే ప్రతిసారి ఆమెకు తన ఆమోదం తెలిపి రాజీపడిపోతూ వుంటాడు.

కానీ—దమయంతి, భర్తకున్న ఆ సహజ గుణాన్ని చాలా సామాన్యంగా, భావిస్తుంది! తను వేలెత్తి చూపిస్తే తప్పు-అతని లోపం తెలుసుకోలేని అమాయకుడిలా తలపోస్తుంది!

శంకర్రావు 'సరే'నని ఒప్పుకోడం ఆమెకి గెలుపులా అనిపించింది! రోజులు గడిచిపోతున్నాయి.

పాప, అన్నప్రకారం బాబు కాలేజీలోనే చేరింది.

బాబు కూడా ఏమంతగా ఫీలవలేదు. ఇంకా చాలామంది అమ్మాయిలు ఆ కాలేజీలో చదువుతున్నారు. నిజంగా పాప మంచి మార్కులు తెచ్చుకుంటోంది. మధ్య మధ్య శంకర్రావు ఆఫీసు సంగతులు చెప్తుండడం, వాటికి — దమయంతి ఏవో చురకలు తగిలించడం—అతను నవ్వుకుని ఊరుకోడం.... చాలా సహజంగా జరిగిపోతూ వున్నాయి.

ఒక రోజు—

"ఇదిగో దమయంతీ! నీకొక గుడ్ న్యూస్ చెప్పనా?" అన్నాడు శంకర్రావు ఆఫీసు నుంచి వస్తూనే—

"ఏమిటీ?"

"మా లేడీ ప్రెసిడెంట్ ఎవరో తెలుసా? ఆ రోజు

ఇక్కడ భర్తపోలేదూ, ఆవిడే!?''

"అ?!! ఎవరు చెప్పేరూ?'' దమయంతి విభ్రమంగా అడిగింది.

"ఆవిడే!! ఇవాళ లంచ్ అవర్‌లో అంతా టీ తాగుతున్నాం! మాటల మధ్య తనకి జరిగిన అన్యాయం చెప్పుకుని....ఎన్నాళ్ళని పుట్టింట్లో కూర్చుని తినాలనీ, ఇంతకుముందు మెట్రిక్ ప్యాసై వుందిట! అందుకని టైపు షార్ట్‌హాండ్ పరీక్షలు ప్యాసై—ఈ ఉద్యోగానికి అప్లై చేసిందిట! వచ్చేసింది! సరే ఆవిడ వచ్చి చేరిపోయింది.

"ఇప్పుడు ఆవిడకి ఎంతో హాయిగా, తన కాళ్ళ మీద తను బ్రతుకుతున్నందుకు గర్వంగా ధైర్యంగా వుందిట. అదంతా వింటున్నప్పుడు నేను ఎంత ఆశ్చర్యపడ్డానో? తను ఇప్పుడు బాగా రికవరీ అయిపోయింది. అందుకే నేను చెప్పేను—ఆ రోజు మనం, ముఖ్యంగా నువ్వు చాలా ఫీలయ్యావనీ, ఈ వార్త వుంటే నువ్వు చాలా ఆనందిస్తావని కూడా చెప్పేను. తను నీకు చాలా కృతజ్ఞతలు చెప్పుకుంది. మనింటికి ఓసారి వస్తానని కూడా చెప్పింది.''

"అహా! అలాగా? ఓసారి తీసుకురండి!'' అంది దమయంతి.

"తప్పకుండా!'' అన్నాడు శంకర్రావు.

అతనికి చాలా సంతోషంగా వుంది. ఆ రోజు భార్య ఎంతగా కదిలిపోయిందీ? కానీ ఇప్పుడు ఆ అమ్మాయి...అదే హేమ ఎంత హాయిగా వుందో కళ్ళతో చూస్తే....దమయంతి మనస్సు ఊరట పొందుతుంది, అనుకున్నాడు.

మర్నాడే తీసుకుని వచ్చాడు హేమని.

దమయంతి మర్యాదగా ఆహ్వానించింది.

'హేమ' నిజంగా చాలా బావుంది. సన్నగా, పచ్చగా, నవ్వుముఖంతో వుంది. చేతులకి రెండు బంగారు గాజులు, వాచీ, మెళ్ళో సన్ననిగొలుసు, చెవులకి చిన్న దుద్దులు....కనుబొమ్మల మధ్య కనీ కనిపించనంతగా నల్ల తిలకం బొట్టు—ఫుల్ వాయిల్ చీర, మేచింగ్ జాకెట్....అంతా సింపుల్ అండ్ స్వీట్‌గా కనిపించింది. తెలిసినవాళ్ళకి తప్ప-లేకపోతే ఆమె 'విధవ' అని అసలే తెలియ వట్టుంది.

పాప కూడా ఆ సమయంలో అక్కడే కూర్చుని వుంది.

నవ్వుతూ, చక్కగా కలుపుగోలుగా మాట్లాడు తున్న హేమని, ఇన్నాళ్ళ తర్వాత మళ్ళీ పాత స్మృతిని తవ్వి పలకరించడం భావ్యం కాదని, దమయంతి జాగ్రత్తగా మాట్లాడింది, హేమ కూడా భర్తని గురించి పెద్దగా చెప్పలేదు. తను ఆఫీసు సర్కిల్‌లో ఎలా నిలబడగల్గిందో....కొలీగ్స్ ఎంత మంచివాళ్ళో, మగవాళ్ళ మధ్య పని చేస్తున్నట్టే లేదనీ....ఇలా ఆఫీసులో అంతా సభ్యతగా వుంటారని తను ఊహించనే లేదనీ....చాలా చాలా చెప్పింది.

అవన్నీ ఆఫీసు విషయాలు.

కొలీగ్స్ సహృదయాలు.

అంతే తప్ప బాధలు, బెంగలు, విప్లవభావాలు, పరాజయం, హేళన, అవమానాలు ఇలాంటి టాపిక్స్ రాలేదు. టిఫెన్ కాఫీలయ్యాయి. రెండు గంటల తర్వాత లేచి 'వస్తానండి' అని బయల్దేరింది.

చెప్పులేసుకుని శంకర్రావు వెనకాలే వెళ్ళాడు.

❋

"మమ్మీ! అబ్బ! ఆరోజు హేమకి ఈవిడకి ఎంత తేడా వుందో తెలుసా? అసలు నమ్మలేం. బాపురే! నేలమీద పడి దొర్లి దొర్లి ఏడ్చింది! ఇప్పుడు అబ్బ! ఎంత సంతోషంగా వుందో చూడూ? పర్వాలేదు భర్త పోతే హాయిగా బ్రతక గలరన్న మాట?....''

పాప ఏదో అంటూనే వుంది....

దమయంతి 'ఊ!' కొడ్తోందిగానీ ఆమె మస్తిష్కంలో కొత్త రంగులు పూసుకుంటున్న ఊహలు పేరుకుంటున్నాయి! ఆనాడు తను అనవసరంగా జాలి పడ్డాననిపిస్తోంది! తన సానుభూతి నిర్వీర్యమై పోయినట్టుంది! ఆఫీసులో కూడా హేమ యిలా నవ్వుతూ, తుళ్ళుతూ వుంటుందన్నమాట!? అంతా మంచివాళ్ళేట! మగవాళ్ళ మీద ఎంతటి సదభిప్రాయం?

పాప-తల్లి పరధ్యాస గమనించి అక్కడి నుంచి వెళ్ళిపోయింది!

ఆ రాత్రి దమయంతి చాలా అసహనంగా, అసౌకర్యంగా, నిద్రపట్టక మంచం మీద దొర్లుతూనే వుంది! శంకర్రావు గమనించినా 'మళ్ళీ ఆమెకు ఏ ఆలోచన వచ్చిందో ఏ విప్లవానికి పునాది వేస్తోందో?'' అని ఊరుకున్నాడు. గిర్రున ఆర్నెల్లు తిరిగిపోయేయి!

ఈ మధ్య శంకర్రావుని, దమయంతే అడుగు తోంది—

"హేమ బాగుందా?''

"ఆ! ఆ!''

"ఇవాళ మీరు టీ ఇప్పించకపోయేరా?''

"ఇప్పించేనులే!''

"ఓహో! మరి టిఫెనో?''

"వద్దంది!''

"అయ్యో పాపం! అదేం?

"ఏమిటో? చాలా మొహమాటం!''

"చ్చొ! చ్చొ! పోగొట్టండి! అయినా ఇన్నాళ్ళయాక మొహమాటం కాదది, బెట్టు! పాపం మీరంతా చాలా మంచివాళ్ళు కదా? అంతా తలొక సారి ఇప్పిస్తున్నారా, ఒక్కసారే ఇప్పిస్తున్నారా?''

"దమయంతి!'' తెల్లబోతూ పిల్చేడు శంకర్రావు.

"ఎందుకండీ ఆశ్చర్యం? తెల్లనివన్నీ పాలని నమ్మి, మహా బాధపడి జాలి చూపే నాలాంటిది మీ ఆఫీసు సైనం తెల్సుకున్నాక - విడ్డూరపడాలి గానీ...'' అంటూ నవ్వేసి వెళ్ళిపోయింది.

శంకర్రావుకి బుర్ర తిరగడం మొదలైంది!

ఇంచుమించు రెండు రోజులకొకసారి ఇదే భాగోతం! వినుగేస్తుంది. వినిపించుకోనట్టు బయటికి వెళ్ళిపోతున్నాడు!

*

ఓ రోజు ఇంటికి వచ్చేసరికి - అతని మనసు అసలే బాగులేదు! దానికితోడు గదిలో నుంచి మాటలు విన్పిస్తున్నాయి!

దమయంతి పాపని గద్దిస్తోంది! ఊహూ! గర్జిస్తోంది!

"ఇంత పని చేస్తావా? ఎంత అప్రతిష్ఠ? నేను నల్గురిలో తల ఎత్తి ఎలా బ్రతకగలను? ఒళ్ళు పైన తెలియకుండా తిరుగుతావా? ఎవడు వాడు? చెప్పు! పీక పిసికేస్తాను! వాణ్ణి దాటిపోనివ్వను! నల్గురిలో పెట్టి కడిగేస్తాను! నీ దారిని నిన్ను వదిలేసిపోతాడా? నీకు బుద్ధి లేదూ? ఎలా లొంగేవు? నాకు ఒక్కసారేనా చెప్పేవా? చెప్పు! ఎవడు వాడు అరగంట నుంచి అడుగుతూ వుంటే చెప్పవేం? చంపేస్తాను. నరికి పోగులే పెడ్తాను. చెప్తావా లేదా?''

ఫెడీ ఫెడీ చప్పుడు పాప వెక్కిళ్ళు వినిపించేయి! చరాల్న ముందుకు దూకి, గదితలుపులు తోసి చూసేడు శంకర్రావు. పాప పోనిటేల్